...మన ఆంధ్రభాషానిలయము
[illegible] సంఖ్య:- [illegible]
గ్రం సంఖ్య:- 26

విజయరాంపురము ప్రొప్రయిటరు

శ్రీ [illegible]లికాని వేంకటసూర్యారావుగా[illegible]

ఆశ్రితుఁడు

క్రొత్తపల్లి సుందరరామయ్యచే,

రచియింపఁబడినది.

[illegible] నల్లూర్ కర్రా వేంకటరత్నముచే,

ప్రచురింపఁబడియె.

రామమోహన ముద్రాక్షరశాల, ఏలూరు.

(మొదటికూర్పు 1000 ప్రతులు.)

1915.

కాపీరైట్ రిజష్టర్డు.

దీని వెల 0—8—0 అణాలు.

శ్రీ

వ్రణచికిత్స.

శా. శ్రీమద్ద్రోణగిరీంద్రహస్తుఁడును, ధాత్రీపుత్రికామాళి ర
క్షామేయప్రతిభావిభాసితుఁడు రామాంఘ్య్రర్చనామోదస
త్క్షేముండుగ్రనిశాట భంజనుఁడు భస్మీభూతలంకాపురీ
ధామైశ్వర్యుఁడు వాయునందనుఁడు నిత్యంబున్ననుఁ బ్రోవుతన్

తా. ఇది వ్రణచికిత్స యను గ్రంథమగుటచేతను ఆంజనేయునిఁ గృతినాయకునిగా నియమింపఁ బడెను. ద్రోణగిరీంద్ర హస్తుఁడగుటచే వనమూలికలు మొదలయినవాని సూచనయు లక్ష్మణమూర్ఛను బోఁగొట్టుట వలన వైద్యశిఖామణి యనియుఁ దేలుచున్నది.

సీసమాలిక.

పాటసుగంధి యీశ్వరికన్యకోమలి
కఱుకుపాలయునుప్పి గాన్గుదొండ
దింతెనయులిమిరి తెల్లజిల్లేడు వా
కుడు బోడసరమును నడవికంద
నల్లయుమ్మెత్తయుఁ జల్లమునుగ నేల
తాడివట్టికసింత జీడితెగడ

నేలగుమ్మడిరేల నేలవేములవంగ
చిక్కుడుగురివింద చెంబపాల
కొడిసిరత్నపురుష కోకిలహంసపా
దియుఁ బిల్లితేగలు దిప్పచిత్ర
మూలముచ్చింతయు భూశర్కరయు జిత్తి
కారింగువయుఁ బొన్నగంటిగుంట
కలగరనాభియు నెలుకజీడియుఁ బర్ప
టమును వావింటయుఁ జెముడుగార
పల్లేరుపెన్నేరు నల్లేరునూడుగ
దూసరయును బొడ్డుబూసరయుచు
గీ. చేదరాసియుఁగాడేప చేదుబీర
నాగముసీఁడియుఁ గలబందచాగమొదలు
సకలవనమూలికలచేత జానుమీఱు
వనవినోదంబుచెందు ర్రిజనపదంబు. 2

తా. ఈవనమూలికలు గ్రంథకర్త స్వయముగా వాడినవియు, నివాసమగు చెందుర్తియడవిలో నివి యన్నియుం దొఱకునవియనియు వ్రణచికిత్సలలోఁ దరుచు వాడఁబడునవి యనియుం దెల్పియుండెను.

సీ. సర్వవిషము మంత్రశక్తిచేనీరుగాఁ
గావించిమాతాతగాంచెఁబేరు
మంత్రజలంబుచే మానినీ ప్రసవవే
దనమాన్పిమాతండ్రి తాల్చెఁగీర్తిఁ

బశుచికిత్సలు పెక్కు పరికించి నేర్పుతో
వ్రాసినాయన్న మేల్వాసిగాంచె
నేనుభిషగ్వర స్నేహంబునం జేసి
వ్రణచికిత్సయనంగఁ బరగుదీని,
గీ॥ వ్రాయఁగాఁబూనితిని క్రొత్తపల్లివంశ
జుఁడను సుందరరామాహ్వయుఁడను దీనఁ
గలుగు గుణములు గ్రహియించి వెలయఁజేయఁ
డార్యులార! సుధీవైద్యవర్యులార! 3

తా॥ ఈపద్యముంబట్టి తాత పాముమంత్రము వేయునట్లును, తండ్రి స్త్రీలుపడు ప్రసవ వేదనను మాన్పునట్లును, అన్నపశుచికిత్సలు తెలిసియున్నట్లును తనకు వైద్యప్రశంస తెలిసియున్నట్లును తేలుచున్నది.

క. చేయఁగఁబూనితి సూత్ర
ప్రాయంబుగ వైద్యశేఖర కృపచే దీనిం
దోయధి దాటిన ఘనకపి
రాయనికడఁ గుప్పిగంతు రమణదలిర్పన్. 4

తా॥ సూత్రప్రాయముగా వైద్యశిఖామణుల కృపచే నీగ్రంథమును వ్రాయుచుంటి ననియు, సముద్రము దాటిన ఆంజనేయునియొద్ద కుప్పిగంతులు వైచినట్లు పెద్దపెద్ద వైద్యగ్రంథములలో నిదియెంతయని విధేయతను గనపరచెను.

సీ. చంద్రుండు లక్ష్మియుచ్చైశ్శ్రవంబును సుర
కరియును నమృతంబుఁ గల్పకంబు

గౌస్తుభమణియాదిగాఁగల్గుసత్పము
త్కరముతోడను బాలకడలియందు
ఘనుఁడుభిషగ్ఘంసయనువునవిష్ణువ
జ్ఝలకులసత్కలశజలనిధికి
నోషధీశుండయియుదయించిసంగమే
శ్వరభిషజుఁడురాజవైద్యనిపుణుఁ
గీ. డతఁడునామాతులుండౌటనందునాకుఁ
గొన్నికొన్నిచికిత్సలుకుదురుపడఁగ
నలవడియెమేనమామపోల్కలుగనిందు
వ్రాయదొరకొంటిసజ్జనవ్రాతములర. 5

తా. పాలసముద్రములో, చంద్రుఁడు, లక్ష్మి, ఉచ్చైశ్రవము, తెల్లయేనుఁగు, అమృతము, కల్పవృక్షము, కౌస్తుభమణి మొదలైనవానితోఁగూడఁ బుట్టినధన్వంతరివలె, విష్ణువజ్ఝలవంశమను పాలసముద్రమునకు, చంద్రునివంటివాఁడును రాజవైద్యుఁడును, సంగమేశ్వరనామముగలయతఁడు మేనమామయగుటచే మేనమామపోల్కలు కొన్నియబ్బి యీగ్రంథమును వ్రాయఁగడంగితిని.

ఉ. వ్రాసిరితొంటిసత్కవులువైద్యవిదుల్ ఘనవైద్యశాస్త్రము
ల్చేసిరితొంటివజ్జులువిశేషగుణప్రదమైనమందులం
బూసకుఁబూసఁగ్రుచ్చుగతిఁ బోలఁగఁజూపకవేలువేలుగా
రాసియొనర్తురయ్యదిభరంబుగదాకను వారికెప్పుడున్. 6

తా. వైద్యముతెలిసిన పూర్వకవీశ్వరులు పెద్దపెద్ద

వైద్యగ్రంథములను వ్రాసిరి. వైద్యులును గొప్పగొప్ప గుణమిచ్చు నౌషధములం జేసిరి. వేఱువేఱుగాఁ జూపక నన్నియు నేకరాసిగానుంచుటచే చూచువారికి చాలభరముగానుండును.

గీ. మినుములును బెసలుకందులు ననుములునొక
గుప్పయొనరిచి యేర్చెడిచొప్పుగాదె
యన్నివిషయములొక గ్రంథమందె వ్రాసి
విషయసూచికఁగనుగొని వెదకుటెల్ల 7

తా. అన్ని సంగతులు ఒక్కగ్రంథమందు కుప్పఁగాఁ జేర్చిపెట్టి కావలసినవిషయమును గ్రహించుటకు విషయసూచిక వెదకుట యెట్టిదనఁగా, మినుములు, పెసలు, కందులు, అనుములు ఏకముచేసి ఒకరాసిపోసి కావలసినదాని నేర్చుకొనుటవంటిది.

ఉ. అద్దిర! యట్లుసేయక మెయాంగలమందునొక్కొక్కదానికిం
బెద్దగ్రంథరాజముల వేఱుగవేఱుగ వ్రాసియుండుటం
దద్దయులాభకారులుగ దాయనినేనును దత్పథంబునన్
ముదులుగుల్కవ్రాయుటకు బూనితిఁబెద్దలయొద్దఁబిన్ననై.

తా. ఆంగ్లేయభాషలో నట్లుసేయక ఒక్కొక్కవిషయమున కొక్కొక్కగ్రంథమును వేఱువేఱుగా వ్రాసియుండిరని నేనును, ఆదారిని వ్రాయ యత్నించితిని.

క. ఒక్కొక్కయవయంబున
కొక్కొక్కటివ్రాసినట్టి హాణులవలెనే

నొక్కొక్కరుజకు వేఱుగ
నొక్కొక గ్రంథంబు వ్రాయ నూహసలిపితిఁ. 9

తా. ఆంగ్లేయభాషలో, ఒక్కొక్క అవయవమునకొక్కొక్క గ్రంథము వ్రాసినట్లే నేను, ఒక్కొక్క రోగమునకొక్కొక్క గ్రంథము వ్రాయ నూహించితిని.

ఉ. ఊహజనించినంతటనె యూరకయుండిన నేమిలాభమా
నీహజనించికబ్బముల నెన్నిఁటినో రచియింపఁ బ్రాజ్ఞసం
దోహముసాహసింపవలె దుర్భరమైననలంతియైనసం
చాహరిరాయఁ బూర్ణహృదయంబుననమ్ముచువ్రాయఁ
బూనితిఁ. 10

తా. తలంపుపుట్టినపిమ్మట కష్టమైనం దేలికయైన నూరకుండుటతగదని, కృతీశ్వరుఁడగు వాయునందనుని నమ్మి వ్రాయఁబూనితిని.

కర్మవిపాకము.

క. ఏపుననుత్తమజాతి
స్త్రీపంచశరప్రవృత్తి శిరమునఁ గురుపుల్
బ్రాపించునందులకుఁ బ్రా
జాపత్యవ్రతము మేలు సమకూర్పఁగదుఁ. 11

తా. ఉత్తమజాతి స్త్రీతోఁ గ్రీడించుటఁజేసి శిరస్సునఁ గురుపులు పుట్టును. దీనికి ప్రాజాపత్యవ్రతము సేయవలయును.

చ. నలువుగఁబుణ్యకర్మల నొనర్చెడిపట్లను గోళ్ళగార్ధభం
బులఁగనుగొన్న హేతువున బుట్టును తప్పకనాశికావ్రణం
బులుగడుఁదన్నివారణము పొందెడుమహత్తరమైన వేదరు
క్కులఁదగనన్నముఁ ఘృతముఁ గూరిమిహోమము సేసి
వెండియుఁ 12

తా. పుణ్యకర్మలను శేయుసమయమున కోళ్ళను, గాడిదెలను చూచుటచే నాసికావ్రణంబులు జన్మించును. ఆపాపనివారణార్థము వేదఋక్కులచే నన్నమును నేయియు హోమము చేసి.

గీ. ఎలమిశ్రీసూక్తమును జపియించిశిఖను
మహితశంకరసంకల్పమంత్రితమగు
నక్షతలుగానిదూర్వాంబులైనఁగాని
తాల్పవలయును రక్షణార్థంబునరుఁడు. 13

తా. శ్రీసూక్తముపఠించి శివసంకల్పముచే మంత్రింపఁబడిన, అక్షతలనుగాని, దూర్వాంకురములనుగాని శిఖను ధరించవలయును.

వ్రణలక్షణము.

క. వ్రణముదగుశ్శారీర
మ్మనియునునాగంతుకమనియందుఁగ్రమమునన్
జనియించువాతదోషం
బునశస్త్రాదికమువలనఁబొరినిరుతెగలై. 14

తా. శారీరమనియు, ఆగంతుకమనియు, వ్రణములు రెండువిధములు. అందు శారీరమ్ములు వాతదోషముచేతను, ఆగంతుకములు శస్త్రాదికమువలనను గలుగును.

చ. జడముగనుంట ముట్టుకొనఁ జట్టువలెన్గనుపించుచుంట య
ప్పుడప్పుడునొప్పితో మిగుల బొట్లుస్రవించుచునుంటనల్లగా
గుడమువిధంబుగాఁగఁగనుగొబడుచుండుట గల్గియుండినం
దడయకవాతజవ్రణము తప్పదటంచు నెఱుంగఁగావలెన్.

తా. కదలికలేనిదై ముట్టుకొనినయెడల రాయివలెనుండి అప్పుడప్పుడు నొప్పి, పోట్లుస్రవించుటగల్గి నల్లగా బెల్లపురంగు గలిగియుండినయెడల వాతమువలనఁ బుట్టినవ్రణమని తెలిసికొనవలెను.

ఉ. దప్పియు మోహముల్ జ్వరము దాపము చెమ్మటచీల్చునట్లుగా
నొప్పిస్రవించుచుండుటయు నుంజెడువాసన గల్గియుండినం
దప్పకపిత్తజవ్రణ విధంబని యెంచుచు వైద్యులెల్ల నేఁ
జెప్పినయౌషధంబులను జేసిచికిత్సలు సేయుటొప్పగున్. 16

తా. దాహము, మోహము, ఉష్ణము, తాపము, చెమట, చీల్చుచున్నట్లు నొప్పి స్రవించుట, వాసనగల్గి యున్న యెడ పైత్యమువలన పుట్టినవ్రణమని యెంచి నేనీ గ్రంథమునం జెప్పిన ఔషధములను జేసి వైద్యులు చికిత్సఁ జేయుట తగును.

గీ. జడము దట్టముజిగట నిశ్చలమునొప్పి
పాండువర్ణముకొద్ది స్రావంబుఁగల్గి
పండుటకుఁ జెరకాలంబు పట్టెనేని
శ్లేష్మజవ్రణమంచును జెప్పఁబడును. 17

తా. జడత్వమును, దట్టము, జిగట, చలనము లేకుండుట, నొప్పి, పాండువర్ణము, కొంచెము స్రవించుట, ఇవి కలిగి పక్వమునకువచ్చుటకు చాలకాలము పట్టినయెడల శ్లేష్మమువలనఁ బుట్టినవ్రణమని చెప్పఁబడును.

సీ. చర్మంబునందు మాంసమునందుమర్మర
హితమైన తావులసృష్టియగుచు
నుష్ణంబుమిక్కిలి తృష్ణయు మొదలౌను
పద్రవరహిత యౌవనముగల్గి
వెలయు యుక్తాయుక్త వేచనగల్గిన
మనుజులకెందు హేమంతమందు
శిశిరంబునను జనించిననూతనవ్రణ
మ్ములు సుఖవ్రణసంజ్ఞఁ బొందియుండు
గీ. నట్టివ్రణములు సుఖసాధ్యమని యెఱింగి
భిషజులీగ్రంథమునను జెప్పినతెఱంగు

తప్పకుండంగదగు చికిత్సలొనరించి
వాసిఁగాంచుటమేలు భూవలయమందు. 18

తా. చర్మమునందును, మాంసమునందును, మర్మస్థలములయందును బుట్టి, ఉష్ణము, దాహము, మొదలయిన ఉపద్రవములేని యౌవనముగలిగి యుక్తాయుక్త వివేచనయుండిన మనుజులకు హేమంతశిశిర ఋతువులందుఁ బుట్టిన నూతన వ్రణములు సుఖవ్రణము లనఁబడును. అట్టివ్రణములు సులభసాధ్యములని గ్రహించి వైద్యులు ఈగ్రంథమందుఁ జెప్పినరీతి తప్పక చికిత్సలు జేసి పేరుగాంచుటమంచిది.

గీ. చెడినరక్తంబుఁ గుళ్ళిన చీముగలిగి
వ్రణముళోపల గుల్లయై పయినుబ్బి
కడువికారంపు వర్ణంబుఁ గలిగియుండు
సాౕవవేదనతోడ దుష్టవ్రణంబు. 19

తా. చెడిన రక్తముతోను, కుళ్ళిన చీముతోను ఉండి, లోపలగుల్లయై పయికి ఉబ్బినట్లుండి మిక్కిలి వికారపురంగుగలిగి సాౕవబాధగలిగియుండునది దుష్టవ్రణము.

మ మొనవిస్పష్టముగాఁగనుండుటయు వాపుంబోట్లు లేకుంటజిహ్వానుహస్తంబునుబోలియుండుటవప్రత్వక్తుల్యవర్ణంబుగల్గినదైయుండుటఁబక్వమైవౕణముచిక్కెన్సాధ్యమానింకనం
చునువైద్యంబొనరించిమానుపఁగవచ్చుఁగా వైద్యులెప్పట్టు
నన్. 20

తా. మొనతేరియుండుట, వాపు, పోట్లులేకుండుట, నాలుకను, చేతిని పోలియుండుట, దేహముయొక్క చర్మము రంగుతో సరిగానుండుట గలిగియున్నయెడల వ్రణము పక్వమునకు వచ్చినదని తెలిసికొని వైద్యులు వైద్యముచేసి మాన్పవచ్చును.

గీ. క్షయయు, మధుమేహకుష్ఠు విషములుగల్గి
బాధపడుమర్త్యునకుఁ బుట్టువ్రణము, వ్రణము
మీఁదసింకొక వ్రణము జన్మించెనేనిఁ
గష్టసాధ్యమనుచు నెఱుఁగంగవలయు. 21

తా. క్షయ, మధుమేహము, కుష్ఠు, విషములు, ఇవికలిగి బాధపడుచుండు మనుష్యునకుఁ బుట్టిన వ్రణమును, వ్రణముమీఁద వ్రణముబుట్టినను కష్టసాధ్యమని తెలిసి కొనవలెను.

గీ. అగరుచందన కమలపుష్పాజ్య మద్య
గంధఫల్యాది వస్తుసుగంధతుల్య
సౌరభంబులు గలుగ నసాధ్యమగుట
కాక నావ్రణమున మృతిగల్గునిజము. 22

తా. అగరువలెను, మంచిగంధము వలెను, కమలము వలెను, పూవువలెను, నేయివలెను, కల్లువలెను, సంపెంగవలెను వాసనపుట్టినయెడల అసాధ్యమగుటయేగాక, ఆవ్రణమువలన మరణముకూడ సంభవించును.

గీ. వాతదోషంబున విషమపాకమగుచుఁ
బైత్యదోషమునను శీఘ్రపక్వమగుచు

కఠిన కఫదోషమునఁ జిరకాలపక్వ
మగుచు దేహిని వ్రణములు నొగులఁజేయు. 23

తా. వాతదోషముచేత విషపక్వము గలవియు, పైత్యదోషమున శీఘ్రపక్వముగలవియు, కఫదోషమునఁ జిరకాలపక్వము గలవియునై వ్రణములు మనుజుని బాధించును.

క. చను రక్తాగంతుకమగు
వ్రణమది పిత్తవ్రణంబువలెశీఘ్రముగం
గనుబక్వము భిషజులుచ
య్యనినీ భేదములనెఱుఁగనగు నెవ్వేడలన్. 24

తా. రక్తాగంతుకమైన వ్రణము పైత్య వ్రణము వలె శీఘ్రపక్వమునుబొందును. ఈభేదమును వైద్యులు తెలిసికొని యుండవలెను.

గీ. వాతమునఁబోట్లు పిత్తము వలనఁ బక్వ
మగుట కఫమునఁ జీముగలుగుటసాజ
మనిభిషక్కులు తెలిసి వైద్యంబుసేయ
నగును లేకున్ననది యసాధ్యంబుజగతి. 25

తా. వాతమువలన పోట్లును, పైత్యమువలన పక్వము నకువచ్చుట, కఫమువలన చీముపట్టుట, ఇవిసహజమని వైద్యులు తెలిసికొని వైద్యము సేయవలయును గాని లేకపోయిన ధ్యముకాదు.

క. వ్రణముల పక్వాపక్వము
లనుబాగుగ గుర్తెఱింగి లక్షణయుక్తం

బును శాస్త్రసమ్మతంబై
చనునట్టి చికిత్స సేయ సాధ్యంబరయన్. 26

తా. వ్రణములు పక్వమునకు వచ్చినదియు, లేనిదియు, బాగుగాఁ దెలిసికొని, లక్షణ యుక్తమై శాస్త్రసమ్మతమైన చికిత్స జేయుట సాధ్యము.

క. పక్వముగాని వ్రణంబును
బక్వమయినదంచుఁ జెదుపువాఁడును మఱియుం
బక్వంబైన వ్రణంబును
బక్వముగాదనెడునతఁడు బాలిశులెందున్. 27

తా. పక్వముగాని వ్రణమును పక్వమునకువచ్చెవని చెదుపువాఁడను, పక్వమునకు వచ్చిన వ్రణమును పక్వమునకురాలేదనువాఁడును, మూఢులు.

SREE VEMANA ANDHRA
HYDERABAD
1923

వ్రణ చికిత్సలు.

గీ. కటుకరోహిణి జిల్లేడు కడిమిజువ్వి
రావిప్రబ్బలియుఁ గరవీరమును వట్టి
యత్తియును వీనిదొాగపాయమును బెట్టి
కడిగినంబుండ్లుమానును గపివరేణ్య 28

తా. కటుకరోహిణి, జిల్లేడు, కడిమి, జువ్వి, రావి, ప్రబ్బలి, గన్నేరు, మఱ్ఱి, అత్తి, వీనిచెక్కలతో కషాయమును బెట్టి పుండ్లను కడిగినచో, మానును.

గీ. కప్పురము నింగిలీకము గవ్వపలుకు
మంచిసాంబ్రాణి యివిమూఁడు మైనమువలె
నూరిపట్టించినను సౌఖ్యమేరుపడఁగ
నెట్టిమేహవ్రణంబులు నేనిమాను. 29

తా. కర్పూరము, ఇంగిలీకము, మంచి గవ్వపలుకు సాంబ్రాణి యివిమూఁడును మైనమువలెమెత్తగానూరిపట్టించిన యెడల, ఎట్టిమేహవ్రణములైనను మానును.

గీ. కరకకాయయుఁదాడి యుసిరికకాయ
యునుగషాయంబుగం దీసియొనరగుగ్గి
లంపుజూర్ణముతోఁ ద్రావఁగంపుస్రావ
పక్వములుఁబోట్లుఁగల పుండ్లవాపులడఁగు. 30

తా. కరకతాడి యుసిరికలను ఈమూటిని కషాయము తీసి గుగ్గిలపుచూర్ణముతోఁగలిపి త్రాగినయెడల కంపు, స్రావముఁ పక్వము, పోట్లుగలిగియున్న కురుపులయొక్క వాపులు తీయును.

ఆ. ముసిఁడిపండుగుంజు వసజమ్మియాకును
మిరియములును సరిగమేకపంచి
తమునసూరిరాయఁ దగునుపైత్యవ్రణ
ములకుఁదానమేలు గలుగఁగలదు. 31

తా. మునిసిగపండుగుంజును, వస, జమ్మియాకు, మిరియములు సమానముగా మేకపంచితముతోనూరి రాచినయెడల పైత్య వ్రణములుమానును.

గీ. రోకఁటినిదంచికొని పెద్దటేకుపట్ట
కాంజికముతోడనూరి కల్కముగఁజేసి
పూయవాతవ్రణమ్ములు పూఁటలోన
మాడుగట్టుచువెంటనే మానఁగలవు. 32

తా. రోకలితో పెద్దటేకుచెక్కనుదంచి యుంచుకొని కలితో (తరవాణి)నూరికల్కముగాఁజేసి పూసినయెడల వాతవ్రణములు పూటకుమాడుగట్టి మానిపోవును.

సీ. తెలుపైనపల్కుగుగ్గిలము తులంబును
గలువముననునూరి తులముహింగు
ళమునుమమూర తుత్థమరతులంబుపెం
కుననుబొంగఁగఁజేసి గుండగొట్టి
మైలుతుత్థపుపొడి మఱిగుగ్గిలపుఁబొడి
రెండునుగల్పి యేరండతైల
ముననుడికించియందున నింగిలీకపు
చూర్ణముఁగల్పి యించుక ప్రశస్త
గీ. మైనమైనంబుఁజేరిచి యదిజిగురుగ
వండిగుడ్డకుఁబట్టించి వ్రణముమీఁద
వేయవాతవ్రణంబుల వేగఁగోసి
కలుషమునుదీసివైచి సౌఖ్యంబొసఁగు. 33

VEMANA ANDHRA HYDERABAD 1923

తా. తెల్లని పల్కుగుగ్గిలము కలువములో నూరియుంచుకొని, ఒకతులము ఇంగిలీకము, అరతులము మయూరతుత్థము ఇవి రెండును పెంకులో వేసి పొంగించి గుండకొట్టి, మైలుతుత్థపుపొడి, గుగ్గిలపుపొడి రెండును గలిపి, ఆముదమున నుడికించి, అందు ఇంగిలీకపుపొడి గలిపి కొంచెము మంచిమైనమును జేర్చి అదియంతయును జిగురు వచ్చునట్లు వండి గుడ్డకు పట్టించి వాతవ్రణముల కంటించిన యెడల వేగముగాఁ గోసివైచిలోపలనున్న కల్మషమును దీసివైచి సౌఖ్యమొసంగును.

వ్రణములు పగులుటకు చికిత్సలు.

క. ఏనుఁగుదంతము చిక్కఁగఁ
బానీయంబులనునూరి పట్టించిననెం
తేసిఁగఠినమగువ్రణముం
గానిదినములోనఁ బగులఁగలదు మహాత్మా 34

తా. ఏనుఁగుదంతమును నీళ్లతో చిక్కగా నుండునట్లు అరగఁదీసి పట్టించిన యెడల ఎంతకఠిన వ్రణములైననుదినములో పగులును.

గీ. మిరియములుఁ బావురపుపెంట సరిగనూరి
కట్టినను బేడయుడికించి కట్టుచున్నఁ
బదిదినములకు సెలపుండు బలముతగ్గి
మాని సౌఖ్యంబొసంగును మనుజునకును. 35

తా. మిరియములు, పావురపుపెంటికలు, సమానము గానూరి కట్టినను, పేడ ఉడికించికట్టుచున్న నుపదిరోజులలోసెల పుండుబలముతగ్గిమానిమనుజునకుసౌఖ్యమిచ్చును.

గీ. యవలుగోధుమలును నూరియందు క్షార
ముంగలిపిపూసినను సున్నమును బసపు బ
సుమమునంగల్పిరాచిన నిమిషముననె
వ్రణపటుత్వంబు దగ్గుచుఁ బగులఁగలదు. 36

తా. బియ్యము, గోధుమలు నూరి అందు ఉప్పుగలిపి రాచినను సున్నము పసుపుపొడిగలిపి రాచినను నిమిషములో వ్రణముయొక్క గట్టితనముపోయి పగులును.

గీ. మేకపెంటికబూడిద మెత్తగాను
నూరిసాంబరి లవణంబునుం గలుపుచు
లేపనము సేసిరేనియు నేపుదగ్గి
వ్రణముజామగునంతకుఁ బగులఁగలదు. 37

తా. మేకపెంటికలు బూడిద మెత్తగా నూరి, అందు సాంబరలవణమునుగలిపి పూసినయెడల వ్రణము యేపుతగ్గి జాములోఁబగులగలదు.

గీ. నల్లమందాముదపుబప్పు నలుగఁగొట్టి
మెత్తఁగానూరి గడ్డలమీఁదరాయఁ
బదినిముసములకుంబుండు పగిలిబాధ
సర్వము నివారణంబయి సంతసమిడు. 38

తా. నల్లమందును, ఆముదపుపప్పును నలుగఁగొట్టి మె త్తగానూరి గడ్డలమీఁద రాచినయెడల పది నిముసములలో పుండుపగిలి బాధనివారణమగును.

గడ్డతేలుటకు.

క. కలబందరసమునను మెం
తులు బియ్యము గోధుమలును నూరిమఱియుని
జలలమగు నవనీతంబును
గలిపియిడిన వేగముగను గడ్డలు దేలుఁ. 39

తా. కలబందరసముతో మెంతులు, బియ్యము, గోధుమలునునూరి నీరులేని వెన్నలోఁగలిపి పట్టించినయెడల వేగముగా గడ్డలుతేలును.

కంతికరగుటకు.

సీ. గంగసిందూరము నింగిలీకము రస
సింధూరమునుమఱి చిత్రమూల
మును రసకర్పూరమును నొక్కటొకటి తు
లమ్ముఁ బంగ్రెండు తులములుమైన
మునసుడికించుచుఁ బుల్లనుగదపి పా
కమురాగనదిదించి కంతియెంత
పరిమితినుండు నాపరిమాణముగఁ బిళ్ళ
వలెఁజేసి యదివెచ్చపరచిదానిఁ
గీ. గంతిపయినిడి మీఁదఁదగరపుబిళ్ళ
పైచికట్టుచునుండిన వరుసగాను

బదిదినంబులలోపల బరువుతగ్గి
వెంటనే కంతికరగును విస్మయముగ. 40

తా. గంగసిందూరము, ఇంగిలీకము, రససిందూరము చిత్రమూలము, రసకర్పూరము ఇవి ఒక్కొకటి తులము చొప్పున నూరి పండ్రెండుతులముల మైనముతో నుడికించి పాకమునకురానిచ్చి దించి కంతికి సరిపడిన బిళ్ళచేసి, అది వెచ్చజేసి కంతిమీఁదఁబెట్టి దానిమీఁద తగరపుబిళ్ళను వేసి పదిదినములు వరుసగా కట్టినయెడల కంతిచిత్రముగా కరగిపోవును.

మడమశూలకు.

సీ. పాలతోనుడికించి వరిపిండికట్టును
గట్టిరేనియు దబ్బకాయకుమ్ము
నంబెట్టియుడికించి నలిపికట్టునుగట్టి
రేని చౌడును నీటనాననిచ్చి
కట్టుగట్టిరయేనిఁ గల్వంబునను నగ్ని
మూతనుమదించి రాతిసున్న
మునుగల్పి నూరి కట్టునుగట్టిరేనియుఁ
దడయక క్షణములో మడమశూల
గీ. పోటునిశ్శేషముగమాని పూర్వపుస్థితి
నాల్గుదినములలోఁగల్గి నడచునట్టి
స్థైర్యమొనఁగును గావునఁదప్పకుండ
వైద్యులీరీతిఁ జేసి పేర్వడయుటొప్పు. 41

తా. వరిపిండిపాలతో ఉడికించి కట్టుగట్టినను, దబ్బకాయ తుమ్ములోఁబెట్టి ఉడికించికట్టుగట్టినను, చిత్రమూలమును నూరి రాతిసున్నముం గల్పికట్టుగట్టినను, మడమశూలపోట్లు క్షణము లోమాని యథాప్రకారముగా నాలుగు దినములలోనడచు నట్టిశక్తి కలుగును. కాఁబట్టివైద్యులీవిధముగా చికిత్సలను జేసి పేరుగాంచుటతగును.

పంగలమాదకు.

సీ. చౌడుతడిపికట్టి చలినీళ్ళుబోసినఁ
బులిచల్లతోడను దెలకపిండి
యనువుగానూరికట్టిన లకుచఫలంబు
నుడికించికట్టిన నుదయమునను
దరవాణియన్న మింతపిసికికట్టినఁ
బెద్దబచ్చలియును బెరుగునూరి
కట్టిన వెన్నయుఁ గదళీఫలంబును
గలిపికట్టినఁబోటు గడియలోన
గీ. మానుటయెగాక పంగలమాదవలని
బాధయెన్నఁటికిని లేకబాగుపడును
పూర్వరీతిని జర్మంబువోయి మరలఁ
దప్పకుండఁగ నీచికిత్సలసలుపుఁడు. 42

తా. చవుడుతడిపికట్టి చలినీళ్ళుపోసినను, పులిమజ్జిగతో తెలకపిండి నూరికట్టినను, నిమ్మకాయ ఉడికించి కట్టినను,

ఉదయపుపూట తరవాణియన్నము పిసికికట్టినను, పెద్దబచ్చలి యాకు పెరుగునూరి కట్టినను, వెన్నయు అరటిపండును గలిపి కట్టినను గడియలోఁ బోటు మానుటయేగాక, ఎన్నఁటికినిమర ల నట్టి బాధలేకుండ పంగలమాదమాని యెప్పటియట్లు చర్మ ము తోడుగునుగాన తప్పక ఈచికిత్సలు సేయవలయును.

ఉడుకుసర్పికి.

గీ. వెలిమిడిని దాల్చి మజ్జిగ వేసికలిపి
లేపనము సేయఁ దెల్లజిల్లెదుసుగంధి
జీరకంబులురెండును నూరినేయి
గలిపిరాచిన నుడుకు సర్పాలుహరించు. 43

తా. తాల్చిన వెలిమిడి, మజ్జిగ వేసికలిపిపూసినను, తెల్ల జిల్లేడు, సుగంధి, నల్లజీలకఱ్ఱ, తెల్లజీలకఱ్ఱ, ఇవినూరి నేతితోఁ గలిపి రాచినను, ఉడుకుసర్పాలుమానును.

గీ. ఉడుకుసర్పివలన బాధపడుచునున్నఁ
గాకిదొండాకుపసరు జిక్కఁగనుదీసి
యావునేతనుగలిపి పూయంగదాని
బాధనిశ్శేషముగమాను బ్లవగవర్య. 44

తా. ఉడుకుసర్పివలన బాధ ఎక్కువుగా నున్నప్పుడు కాకిదొండాకు పసరుదీసి, ఆవునేతిలోఁగలిపి పూసినయెడ నిశ్శే షముగా మానును.

సర్పికి.

సీ. కొండకసింతయు రెండుజీరకములుఁ
బాలసుగంధియు నేలకులును
మానేరుచెక్కయు మంచిమిరియములుఁ
దాడియుఁ దెల్లజిల్లేడు చెక్క
యరతులమరతుల మగునట్లు చూర్ణంబుఁ
జేసిగోఘృతమందుఁ జేర్చియొక్క
మోతాదుఁదినియొక్క మోతాదుకురువుల
కునురాచినను మూఁడుదినములకును
గీ. మంటయును బచ్చియునుగూడ మానిమాఁడి
దేహమెప్పటియట్లులఁ దేజరిల్లు
సర్పికిదిబీరువోని యౌషధముగాన
వైద్యులిబ్భంగిఁ జేసిన వాసిగలుగు 45

తా. కొండకసింత, నల్లజీలకఱ్ఱ, తెల్లజీలకఱ్ఱ, పాలసుగంధి, ఏలకులు, మానేరుచెక్క, మిరియములు, తాడి, తెల్లజిల్లేడుచెక్క, ఇవి అరతులము అరతులము అగునట్లుచూర్ణము జేసి ఆవునేతిలోఁగలిపి, ఒక్కమోతాదులోపలికి పుచ్చుకొని ఒకమోతాదు కురుపులకురాచినయెడల మూఁడుదినములకు మంట, పచ్చి ఇవిమాని మాడిపోయి శరీరము మొదటివలె నగును. ఇది సర్పికి మంచియౌషధము కాఁబట్టి వైద్యులీవిధముగాఁ జేసినయెడల ప్రసిద్ధిగలుగును.

క. చెంబాకు రసమునుమిరి
యంబులువసనాగమునీఁడి యరుగంగాఁ గ
ల్వంబునమెత్తగనొనరిచి
గంబూరంగల్పిరాయఁగా సర్పివిడుఁన్. 46

తా. చెంబాకురసముతో మిరియములు, వస, నాగ ముసీణిగ, ఇవి కల్వములో మెత్తగానూరి కర్పూరముగలిపి రాచినయెడ సర్పి విడిపోవును.

నాడీవ్రణమునకు (నారికురుపు)

సీ. రసముగంధకమువీని సమంబుగనునూరి
దానికిసరిగ ముదారుసింగు
కలిపియన్నిఁటిని జక్కగనూరిదాని ప
రిమితినిగంపిల్ల ముమటికొంచె
ముగమైలుతుత్థమును గలిపినూరి దా
నికినాలుగింతలు నేయిజేర్చి
దానిలోదూదిని దడపివ్రణంబుపై
నునిడినదుష్టవ్రణములుమఱియుఁ
గీ. దీవ్రబాధానమేత నాడీవ్రణములు
నిమిషమునకెగుణాచిచ్చి క్రిమముగాను
వారముదినంబులకు మానుపట్టి సౌఖ్య
మొసఁగునీయౌషధమును జేయుట శుభంబు. 47

తా. పాదరసము, గంధకము, వీనినిసమానముగామర్దించి ఆరెంటికి సరిగా ముదారుసింగునుకలిపి అన్నిటినికలిపిమర్దిం

చి ఆమర్దించినదానియంత నులుమోదుగచూర్ణమును, కొం చెముమైలుతుత్తమునుగలిపిమర్దించి ఆమర్దించినదానికి నాలుగు రెట్లు నేయిగలిపి దానిలోదూదినిదడపి వ్రణంబుపైనవేసినయె డల దుష్టవ్రణములు,ఎక్కువబాధపెట్టునారికురపులు శీఘ్రము గాగుణమిచ్చి వారముదినములలో మానుపట్టి సౌఖ్యమిచ్చును కాఁబట్టి ఈయౌషధమును జేయుట దీనికిముఖ్యము.

ఎదురుకుతిక-కరిణిమూలకు.

గీ. సమముగాఁగను శొంఠిగంధమునునవిసి
యాకుపసరునుగలిపి వేయఁగనెదూది
దీసియంటింపనెదురు కుతికలుఁగరిణి
మూలలునుశాంతినొందుచు ముదమొసంగు. 48

తా. శొంఠిగంధము, అవిసి ఆకుపసరు సమానముగా గలిపి చేసి దానిమీఁదదూదినంటించినయెడల, ఎదురుకుతికలు-కరిణిమూలలు మాని మోదమిచ్చును.

కల్ల వాపునకు.

గీ. సమముగా దుప్పికొమ్ము గంధముసశొంఠి-
మంచిసాంబ్రాణిచనుబాలనుంచినూరి
పట్టువేసినయెడఁగల్ల వాపుశీఘ్రి
ముగనుమానిసుఖంబు నొసఁగుమహాత్మ. 49

తా. దుప్పికొమ్ముగంధము, శొంఠి, సాంబ్రాణి చను బాలతో నూరి పట్టువేసిన యెడల కల్లవాపు శీఘ్రముగా మానును.

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD-DN. 1923.

బిళ్ళలకు

సీ. కలువంబునందున ములగచెక్కరసంబు
రాతిసున్నము మర్దనయొనర్చ
రాచిరయేనియు, రాతిసున్నముఁ గోడి
గ్రుడ్లచొనయు రెండుఁ గూర్చిపట్టి
వేసిరయేని సువాసనగల ముసాం
బ్రము గుగ్గిలముశొంఠి సమముగాఁగ
మైనంబుతోవండి మంచితెల్లనిగుడ్డఁ
బట్టించిబిళ్ళపైఁ బట్టువేయ

గీ. నెట్టి కఠినంపుబిళ్ళలు నేనిఁగఱఁగి
నరమునొప్పియు లేకుండఁ దిరముఁపడును
గాన వైద్యులు రోగులుఁ గ్రమముతప్ప
నీయకుండఁ జికిత్సను సేయుటొప్పు. 50

తా. ములగచెక్కరసము, రాతిసున్నము, ఈరెండును కలువమున నూరి రాచినను, రాతిసున్నము, కోడిగుడ్లచొన రెండునుగలిపి పట్టువేసినను, మంచి ముసాంబ్రము, గుగ్గిలము శొంఠి, సమముగా మైనముతోవండి గుడ్డకుపట్టించి బిళ్ళపైప ట్టువేసినను, ఎటువంటి కఠినపుబిళ్ళలయినను కఱగిపోయి నర మునందు నొప్పికూడ లేకుండఁ బోవును. కాఁబట్టి వైద్యులు రోగులు ఈచికిత్సలను మానక చేయవలెను.

గాలిబిళ్ళలకు.

అ. అవిసెయాకుపసరు నటించియామీఁద
గాలిదగులకుండఁ గట్టిగాను
దూదినద్దరేని తోడనేగాలి బి
ళ్ళలుహరించి సుఖముగలుగఁ జేయు. 51

తా. అవిసెయాకు పసరునుబట్టించి దానిమీఁద గాలి దగులకుండునట్లు దూదిని వత్తుగా అంటించినయెడల వెంటనే గాలిబిళ్ళలు నశించును.

చనుకుదురునకు.

క. చనుకుదురు శొంఠిగంధం
బును బాలనునూరివేయఁ బోవును గానం
జనువైద్య శిఖామణులిది
ఘనవైద్య చికిత్సయంచు గణుతింపవలెన్. 52

తా. శొంఠిగంధమును పాలతోనూరి పట్టించినయెడల చనుకుదురులు నివారణయగును. కాఁబట్టి దీనిని వైద్యులందఱును, గొప్పచికిత్సగాఁ దలంపవలెను.

రొమ్ముకుంపటికి.

గీ. రొమ్ముకుంపటిచే బాధయుమ్మరమయి
నపుడు జిల్లేడుపూవును నావుపాల
తోడనుడికించి యొకరెండు మూఁడుకట్లు
గట్టినను నాలుపోటును గట్టువేగ. 53

తా. రొమ్ముకుంపటివలన బాధ యెక్కువగా నున్నప్పుడు జిల్లేడుపువ్వును ఆవుపాలతో ఉడికించి రెండుమూఁడుకట్లు గట్టినయెడల ఆటు, పోటుతగ్గును.

గీ. పిమ్మటను జేదుపుచ్చను గుమ్మలోనఁ
బెట్టి యాముదమునసూరి కట్టుగట్టి
రేనియొకకట్టునకె మాయమైనభంగి
రొమ్ముకుంపటి వేగ నిర్మూలమగును. 54

తా. తరువాత చేదుపుచ్చకాయ కుమ్ములోఁ బెట్టి, ఆముదముతో నూరి కట్టుగట్టినయెడల ఒక్క కట్టునకే రొమ్ముకుంపటి నశించిపోవును.

ఒడిసెపాలగడ్డలకు.

గీ. ములగచెక్కను లప్పగా నలుగఁగొట్టి
గట్టిగుడ్డను జేరిచి కట్టిసెగను
బెట్టియాముదమునఁ గాపువెట్ట నొడిసె
పాలగడ్డలు దినములోపలనె కఱఁగు. 55

తా. ములగచెక్కను ముద్దగా నలుగఁగొట్టి గట్టిగుడ్డలో వేసికట్టి నిప్పుసెగనుబెట్టి, ఆముదముతో కాపుబెట్టినయెడల ఒడిసెపాలగడ్డలు ఒకదినములో కఱఁగిపోవును.

గండమాలలకు.

గీ. ఆవనూనె సరిద్వారి దేవకాంచ
నంబును సమానముగను గల్వంబునందు

మెత్తగానూరిపట్టింప మెడనుగల్లు
గండమాలలుమానును గవివరేణ్య. 56

తా. ఆవనూనె, నదిలోనినీరు, దేవకాంచనము ఇవిస మానముగాఁ గల్వమునవైచి నూరిపట్టించినయెడల మెడయందుఁబుట్టు గండమాలలుమానును.

గీ. గంధకముఁ బాదరసమును సైంధవలవ
ణమును సమముగ నర్కదుగ్ధములఁ గనక
మూలరసమున మదించి పూసిరేని
గండమాలలు మాను దత్క్షణమెమాడి. 57

తా. గంధకము, పాదరసము, సైంధవ లవణము ఇవి సరిగా జిల్లేడుపాలతోను, సంపెంగ వేళ్ళ రసముతోను మదించిపూసినయెడల వెంటనేమాడిపోయి గండమాలలుమాడిపోవును.

మూలశంకవ్రణమునకు.

గీ. పచ్చిపెన్నేరు నుడికించి పంచదార
పేరినఘృతంబు దానఁ గల్పికొనితిన్న
మూలరోగవిరేచనములును రక్త
పతనమునుగట్టుఁ బిమ్మట జతనమునను. 58

తా. పచ్చి పెన్నేరుదుంపను ఉడికించి, అందులో పంచార, పేరిన నేయి కల్పుకొని తినినయెడల మూలశంక వల

నఁబుట్టిన విరేచనములును, రక్తస్రావమును గట్టును. తరువాత—

గీ. రాత్రినిదిరించునప్పు డేరండతైల
మును గుదంబుననిడి బహిర్భూమికేఁజని
కడుగుకొని పిమ్మటను వసగంధము గూద
మునను దోఁపుచు నిరువది దినములున్న. 59

తా. రాత్రినిద్రపోవునపుడు ఆముదమును గుదస్థాన మునబట్టించి బహిర్దేశమునకు వెళ్ళి శుభ్రముగా కడుగుకొని తరువాత వసగంధము గుదమందుదోపుచు నిరువది దినము లుండిన యెడల.

క. మూలవ్యాధిని గుదమునఁ
దేలిన మేహంపుగ్రిము లతిత్వరగా ని
ర్మూలమగుఁబుండ్లు మానును
జాలగనారోగ్యమబ్బు సత్యముదీనన్. 60

తా. మూలవ్యాధిచేత గుదస్థానమందుఁబుట్టిన మేహపు పురుగులు మిక్కిలివేగముగాపోవును. ఇంతియగాక పుండ్లు మానును. మిక్కిలి ఆరోగ్యము.

గోరుచుట్టునకు.

క. పసపును సున్నంబును రెం
డుసమానంబుగను నరారి డొప్పవలెనొన

ర్చి సరిగనఖమునఁ జుట్టును
ముసరనిడిన గోరుచుట్టు పోకాడు వెసన్. 61

తా. పసుపు, సున్నమును, ఈ రెండును సమానముగా మర్దించి డొప్పవలె జేసిసరిగగోటిచుట్టును క్రమ్మునట్లు అంటించినయెడల గోరుచుట్టు శీఘ్రముగా మానును.

గీ. గోరుచుట్టయి వ్రేలుఁ బగులఁగఁగొట్టు
పోటునాటునుగలిగి నప్పుడొకయింత
గేదెపేడనుగట్టిన నాదినంబె
రక్తమువిరిగి బాధ సర్వమునుమాను. 62

తా. వ్రేలు పగులఁ గొట్టునట్టిబాధకలిగియున్నప్పుడు కొంచెము గేదె పేడను గట్టినయెడల, ఆదినంబుననే రక్తము విరిగి గోరుచుట్టు బాధయంతయును పోవును.

క. జంబీరఫలమునకుఁగ
న్నంబొనరిచి కరరుహంబునకుఁ దగిలింపం
గంబుకముం గట్టినఁగు
స్తుంబరిగట్టినను గోరుచుట్టులుమానున్. 63

తా. నిమ్మపండునకు కన్నముచేసి వ్రేలికిబెట్టినను, పెఙ్కరుగట్టినను, కొత్తిమీరికట్టినను గోరుచుట్లు మానును.

నెత్తురుగడ్డలకు.

గీ. పాలలోపల వరిపిండిపాకముగను
వండి యాముద మించుకవైచిపిసికి

డిప్పఁగాఁజేసి గుడ్డఁగట్టినదినంబు
లోన నెత్తురుగడ్డలు దానఁజితుకు. 64

తా. పాలతో వరిపిండి మెత్తగావండి, కొంచెము ఆముదము గలిపి పిసికి, డిప్పవలెఁజేసి కురుపుమీఁదవైచి గుడ్డ గట్టినయెడల ఒకదినములో నెత్తురుగడ్డలు చితుకును.

ఆ. చందనమును సొంటి గంధంబుఁజిక్కఁగాఁ
గల్పియందులోనఁ గప్పురంబుఁ
జేర్చి లేచుచున్న చిన్న గడ్డలమీఁద
నద్దిరాచిరేని నణఁగిపోవు. 65

తా. మంచిగంధము, సొంటిగంధము, చిక్కఁగాదీసి కల్పి అందులో కర్పూరమునువైచి క్రొత్తఁగా లేచుచున్న చిన్నగడ్డలకు రాచినయెడల అణఁగిపోవును.

గీ. పిడఁకనిప్పు కలువమునఁ బెట్టి యాము
దమున మెత్తఁగనూరి ముద్దగ నొనర్చి
పూటకొకసారి చొప్పున బూసిరేని
వేగ నెత్తురుగడ్డలు బాగుపడును. 66

తా. పిడకనిప్పు కల్వములోఁ బెట్టి ఆముదముతోనూరి ముద్దజేసి పూటకొకమారుచొప్పున పూసినయెడల శీఘ్రముగా నెత్తురు గడ్డలు బాగుపడును.

నాశికావ్రణమునకు.

ఆ. వడ్లగింజ యెత్తు పరమూమహమ్మాయి
గోరువెచ్చనయిన వారిలోనఁ

గానివరహిమాంబు కణములలోఁ గాని
గలిపి రాయ ముక్కుగడ్డమాను. 67

తా. వడ్లగింజ యెత్తు మంచిమహామ్మాయిని గోరువెచ్చగానున్న నీటిలోనయినను మంచునీటిలోనైనను గలిపిపట్టించిన యెడల ముక్కులోఁబుట్టుకురుపు మానును.

ప్రేవుకురుపునకు (అంత్రవ్రణము)

ఆ. అనప పప్పు నీటియందుననానించి
నరారియందు బంచదారఁ గలిపి
తినినఁ బేగునందు జనియించుపుండొక
మూఁడుపూటలకును మాడఁగలదు. 68

తా. అనపపప్పు నీటిలో నానఁబెట్టి మర్దనచేసి అందులో పంచదారకలిపి తినినయెడల ప్రేగులలోఁబుట్టుపుండు ఒక పూటలో మానిపోవును.

నేత్రవ్రణములకు— (లూతవ్రణము)

గీ. నయనమునఁబుట్టు లూతవ్రణములుతువరి
మన్ను బుష్పాంజనమును సమముగనరారి
వ్రేలితోఁ గొల్కి నిడినఁ గుందేలుమాంస
ముచు భుజించినయెడ శీఘ్రముగనుమాను. 69

తా. తువరిమన్ను, పుష్పాంజనము, ఈరెండునుసమాముగా మర్దనచేసి వ్రేలితో కనుకొలికియందుఁ బెట్టినను చెవపిల్లిమాంసముం దినినను, నేత్రవ్రణములు మానును.

ఉ. తుమ్మెదగూటిమన్నగాని దుగ్ధముతోడనుగాని లేకతో
యమ్మునగానినరారి వలయమ్మునగరాచిన లేకమైలుతు
త్థమ్మునుజన్నుబాలనిడఁ దప్పకమానును బూటలోననే
త్రమ్ములమీఁదిగడ్డలగదంకృతులీక్రియసేయుటొప్పగుజ్.

తా. తుమ్మెదగూటిమన్ను తీసికొని పాలతోఁగానిలేక నీటితోఁగాని నరారికురుపునకు చుట్టునురాచినను, లేక మైలుతుత్థమును చన్నుబాలతో నరారిపెట్టినను పూటలోనేత్రముల మీఁది గడ్డలుమానును. కాఁబట్టి వైద్యులీవిధానముచు జేయవలెను.

నాభివ్రణమునకు (విద్రధి.)

గీ. మంగచెక్కయుఁ బాటకారింగువయును
మెత్తగానరారి యదినాభిమీఁదఁగట్ట
విద్రధిసమాఖ్యబొడ్డులో వేయునట్టి
వ్రణము నిశ్శేషముగమాను బ్లవగవర్య. 71

తా. మంగచెక్క, పాటు, కారింగువ ఇవి మూఁడును మెత్తగామర్దనచేసి దానిని బొడ్డుమీఁదఁ గట్టినయెడల విద్రధి యనుపేరుగల బొడ్డులోవేయుకురుపు నిశ్శేషముగామానును.

శిరోవ్రణమునకు.

గీ. మంగచెక్కరసంబును మరగఁగాచి
యందునిరువదియైదవ యంశగాఁబ

పౌండరీకమునిడి తలనిండ రాచి
రుద్దిన శిరోవ్రణంబులు రూపుమాయు. 72

తా. మంగచెక్క రసమును మరుగునట్లుకాచి దానిలో ఇరువదియైదవభాగముగా కర్పూరపుబెండను వైచి తలనిండ రాచి రుద్దినయెడల శిరోవ్రణములు నశించును.

గీ. పెద్దవావింటదొండాకు పేరుకొనిన
సున్నమునునల్పిగుడ్డలోఁ జుట్టిచెవిని
బిండినను జెవిలోఁ బుట్టుపుండుపండి
చితికిమానును మొదలంట శీఘ్రముగను. 73

తా. పెద్దవావింట, దొండాకు, పేరుకొనినసున్నము, ఇవినలిపి గుడ్డలోఁజుట్టి చెవిలోపిండినయెడల చెవికురుపు చితికి శీఘ్రముగామానును.

ఆ. వక్లగింజయెత్తు వరమామహామ్మాయి
గోరువెచ్చనైన వారిలోనఁ
గానివరహిమాంబు కణములఁగానిగ
లిపియిడినను జెవి కురుపులుమాను. 74

తా. వక్లగింజయెత్తు మహామ్మాయి గోరువెచ్చగాను నీటిలోఁగాని మంచిమంచునీటిలోగాని కలిపిపోసినయెడల చెవికురుపులుమానును.

గీ. ఆరెచెక్కరసంబు జంబీరఫల ర
సంబురుద్రజడాకురసంబు సరిగఁ

గలిపిచెవిలోనబోసిన గడ్డలున్నఁ
జితికిపోటంతయును మానుశీఘ్రముగను. 75

తా. ఆరెచెక్కరసము, నిమ్మపండ్ల రసము, రుద్రజడాకురసము ఇవిసమానములుగాఁ గలిపి చెవిలోఁ బోసినయెడల, కురుపులున్నయెడలఁ జితికి వెంటనేపోటుతగ్గును.

గీ. నాగవల్లీదళంబు సున్నమునుబోక
చెక్కయునుధూమ్రపత్రముఁ జితుకఁగొట్టి
గుడ్డలోఁబెట్టిచెవిలోన గురిగఁబిండ
వ్రణమునిశ్శేషముగమాను వనచరేంద్ర. 76

తా. తమలపాకు, సున్నము, పోకచెక్క, పొగాకు ఇవి చితుకగొట్టి గుడ్డలోబెట్టి సరిగా చెవిలోఁ బిండినయెడల వ్రణమునిశ్శేషముగామానును.

నొసటికురుపునకు.

గీ. రెండుగన్నేరువేరుల నెండఁబెట్టి
నూరిఘృతముననైనను నూనెనైన
వండిపూయనొసట నుద్భవంబులైన
పుండ్లుమానును వేగంబ పూర్ణముగను. 77

తా. గన్నేరువేళ్ళను రెండిటిని ఎండఁబెట్టి నూరి నేతితోనైనను లేకనూనెతోనైనను ఉడికించి పూసినయెడలనొసటనుబుట్టినట్టి కురుపులు వెంటనేమానును.

రోమ్ములలోని కురుపులకు.

గీ. మేకపాలను బొంగించి మిరియపుఁబొడి
పంచదారయుఁగల్పి త్రావించిరేని
రొమ్ములోఁబుట్టునట్టి వ్రణమ్ముమూఁడు
దినములకు శాంతినొందును వనచరేంద్ర. 78

తా. పొంగించిన మేకపాలలో మిరియపుబొడి, పంచదారగలిపి త్రాగించినయెడల రొమ్ములోఁబుట్టిన కురుపుమూఁడుదినములకు మానును.

పిల్లలకాళ్ళేతులమీఁది కురుపులకు.

క. బాలురమూత్రమునఁ గడిగి
పాలును సున్నమునుబసుపుబట్టించిపయిఁ
జేలికగట్టిన బిల్లల
కాలిపయిం బుట్టునట్టిగడ్డలుమానున్. 79

తా. పిల్లలమూత్రముతోఁ గడిగివైచి, పాలు, సున్నము, పసపు ఇవిమూఁడునుబట్టించి ఆమీఁదనొక గుడ్డనుగట్టిన యెడల కాలిమీఁదఁబుట్టునట్టి గడ్డలుమానును.

గీ. గుగ్గిలము తేనె మైనము గుడముసైంధ
వలవణము తేనె సమభాగములుగనూరి
పాకమునుబట్టి పగిలినపాదములకుఁ
జేతులకురాయ మానుచు శీఘ్రముగను. 80

తా. గుగ్గిలము, తేనె, మైనము, బెల్లము, సైంధవ లవణము ఇవి సమభాగములుగా నూరిపాకముబట్టి పగిలిన కాళ్ళకు, చేతులకుఁ బట్టించినయెడల వెంటనేమానును.

సాధారణదుష్టవ్రణములకు.

సీ. బదరీదళములు వేపజివురు దగనూరి
గాని నల్లనితిలకల్కమందు
నింబదళములు తేనెయునూరి చేర్చిగా
ని తెగడ తిలలు దంతిమొదలు వస
వేపాకునుం బాటవేరు సైంధవలవ
ణంబు మెత్తగను జూర్ణంబుజేసి
తేనెయందునఁగల్పి గాని లేపనముసే
సినను దుష్టవ్రణమునుబుట్టు
గీ. వాపులన్నియు దినములోపలహరించు
వ్రణము నీర్వట్టకుండఁ గాపాడుఁబుండు
నంబుపుబుట్టకుండు క్షణంబులోన
నౌషధగుణంబు తెలియఁగానగు మహాత్మ. 81

తా. రేగు ఆకులు, వేపాకు ఇవి రెండును నూరి మైనను నల్లనువ్వులు కల్కముచేసి అందు వేపాకులు తేనెతో నూరిచేర్చిమైనను, తెగడ, నువ్వులు, దంతివేరు, వస, వేపాకు, పాటవేరు, సైంధవలవణము ఇవి మెత్తగా చూర్ణముచేసి తేనెలోఁ గలిపిగాని పూసినయెడల దుష్టవ్రణమునందు బుఁ

వాపులన్నియు ఒకరోజులో మాని వ్రణము నీరుపట్టకుండఁ జేసి పుండుపురుగుపట్టనీయక క్షణమాత్రములో ఔషధ గుణము జూపించును.

గీ. మ్రానిపసపును మంజిష్ఠ మణిశిలయును
నేయిపసపును లక్క తేనెయును జేర్చి
కలిపి లేపన మొనరింపఁ గఠినచర్మ
రోగములు మానిపోవును రూఢిగాను. 82

తా. మ్రానిపసపు, మంజిష్ఠ, మణిశిల, నేయి, పసపు, లక్క, తేనె వీనిని జేర్చికలిపి పూసినయెడల ఎంతకఠినము లయిన చర్మరోగము లయినను మానిపోవును.

గీ. అన్నభేది లవంగలోహములు మ్రాని
పసపుఁ ద్రిఫలంబులును నూరి పట్టువేయ
నెట్టివ్రణమును నెన్నఁడుఁ బుట్టకుండ
మాని వెంటనె క్రొత్తచర్మంబు దొడగు. 83

తా. అన్నభేది, లవంగములు, లోహములు, మ్రానిపసపు, కరకతాడి యుసిరికలు, నూరి పట్టించినయెడల నెట్టివ్రణములయినను నెన్నఁడును బుట్టకుండునట్లు మాని వెంటనే క్రొత్తచర్మమును దొడగును.

మ. వెలిగారంబును దెల్లచండ్రియును గంపిల్లంబునుఁ రేణుక
జ్జలజాతచ్ఛద తుత్థముల్ వసయవక్షారంబునుం జిట్రిబ

చ్చలియున్సొంటి లవంగపట్టయును సర్జక్షారముందుల్యావ
గ్గలుగఁ గోఘృతమందు నూరియిడఁ బేరున్నాయుబుంజ్లో
న్నియుఁ. 84

తా. వెలిగారము, తెల్లచంద్ర, వావిలి, పర్పాటకము, తామరాకు, తుత్థములు, వస, యవక్షారము, చిత్రి, బచ్చలి, సొంటి, లవంగపట్ట, సర్జక్షారము, వీనినిసమానభాగములుగా ఆవునేతితో నూరి పట్టించిన యెడల అన్నిజాతుల పుండ్లును నశించును.

గీ. త్రిఫలములును విడంగముఁ దిప్పతీగ
త్రికటుకము చేదుపొట్ల సరిగనునూరి
యంతగుగ్గిలముంచి ప్రత్యహమునక్ష
పరిమితిందిన్నమానును వ్రణము లెల్ల. 85

తా. కరక, తాడి, యుసిరికలును, తిప్పతీగ, శొంఠి పిప్పలి, మిరియములు, చేదుపొట్ల వీనిని సమాన భాగములుగ నూరి అంతగుగ్గిలమునందు జేర్చి ప్రతిరోజును, అక్షపరిమాణా ముభుజించిన యెడల నన్నివ్రణములును మానును.

గీ. గుగ్గిలము త్రిఫలంబులు నుగ్గుసేసి
తేనె యనుపానముగదిన మాను నెట్టి
వ్రణము లేనియుగావున వైద్యులీవి
ధంబుజేసిన రోగిసౌఖ్యంబునొందు. 86

తా. గుగ్గిలము, కరకతాండియుసిరికలు, గుండగాఁగొట్టి తేనెయనుపానముతోఁ దినిన యెడల ఎట్టి వ్రణము లయినను మానును. కనుక వైద్యులీవిధానము జేసినయెడ రోగి సౌఖ్య పడును

క. త్రికటుకములు త్రిఫలంబులు
నొకకల్వమునందు సరిగ నుంచియుమఱియిం
చుకగుగ్గిలంబునిడిమా
త్రకట్టుగట్టి తినఁబుండ్లుతప్పకమానుక్. 87

తా. శొంఠిపిప్పలి మిరియములు, కరకతాండియుసిరికలు సమముగ నొకకల్వమున వైచి కొంచెము గుగ్గిలమును గలిపి మాత్రకట్టఁగట్టి తినినయెడల పుండ్లుమానును.

క. నువులును నతిమధురము సైం
ధవఁలవణము పసుపు నింబదళములువీనిం
దవజూర్ణంబును జేసిమ
ధువున నాయంగమాను దుష్టవ్రణముల్. 88

తా. నువ్వులు, అతిమధురము, సైంధవ లవణము, పసపు, వేపాకు వీనిని చూర్ణముగాఁజేసి తేనెతోఁగలిపి, రాచిన యెడల దుష్టవ్రణములు మానును.

గీ. పసపు నతిమధురము మ్రానిపసపు వసయు
నువ్వువేపాకును దెగడయును సరిగను

నూవుకల్కంబుతోనూరి యావునేయి
గలిపిపూసినఁ జెడుపుండ్లుతొలఁగు వేగ. 89

తా. పసపు, అతిమధురము, మ్రానిపసపు, వస, ఉప్పు వేపాకు, తెగడ, ఇవి సమానభాగములుగా నువ్వుల కల్కము తోఁగలిపినూరి, ఆవునేయి గలిపి పూసిన యెడల శీఘ్రముగాఁ జెడుపుండ్లు మానును.

సీ. శుద్ధవ్రణమును నశుద్ధవ్రణంబును
నశ్వత్థవటకషాయములఁ గడుగ
నగు చేదుపొట్ల వేపాకుకషాయంబు
లనుగడుగంగ వలెను వ్రణమ్ము
వాతవ్రణముగడ్గవలె దశమూలక
షాయంబున వటకషాయమునను
పైత్యవ్రణములఁ గఫవ్రణంబులరేల
చిగురుకషాయంబుచేతఁగడుగ
గీ. వలయునిబ్భంగి క్రమము దప్పక వ్రణములఁ
గడుగనీర్వట్టుటయు నీపిబొడముటయును
సలుపుటయు వాచుటయు లేక శాంతినొందు
వెజ్జులిదిముఖ్యమనుచు భావింపవలయు. 90

తా. రావి మఱ్ఱి కషాయముచే శుద్ధవ్రణములను, అశుద్ధవ్రణములను గడుగవలెను. చేదుపొట్లవేపాకు కషాయముల చేత సాధారణవ్రణములను గడుగవలెను. మెంతి, కోలపొన్న

నేలములగ, ములుక, పల్లేరు, మారేడు, నెల్లి, తుందిలము, గుమ్మడి, కలిగొట్టు, వీనికషాయముచే వాతవ్రణమును గడుగవలెను. మజ్జికషాయముచేత పైత్యవ్రణములు కడుగవలెను. రేలచిగురు కషాయముచేత, కఫవ్రణములు కడుగ వలెను. ఇట్లుకడిగిన యెడల నీరుపట్టుట, వాచుట మొదలయినవి లేక శాంతినొందును, కాఁబట్టి వైద్యులీవైద్యమును ముఖ్యమయి నదిగాఁ దలపవలెను.

మ. మయిసాక్షింగొని మజ్జిపాల సరిగన్మర్దించి పట్టింప వె
న్నయుగర్పూరము నూరిరాచినను వెన్నంజిల్లేడుంబాలు గ
ల్పియిడం బచ్చిపొగాకునూరియిడినన్వేపాకునన్నూనెనూ
రియిడంబుండునబుట్టుపుర్వులునివారించున్సమస్తంబొగిన్

తా. మయిసాక్షిని మజ్జిపాలతో మర్దించిపట్టించినను వెన్నయు, కర్పూరము నూరిరాచినను, వెన్నలోఁజిల్లేడుపాలు కల్పి పట్టించినను, పచ్చిపొగాకు నూరి కట్టినను, వేపాకునూనె నూరిరాచినను, పుండుఁబోఁబుట్టుపురుగులన్నియునునసించును.

పొరల గడ్డకు.

గీ. గాయపాకును వెల్లుల్లిగడ్డవీని
రెండిఁటినినూరి కట్టిన రేలచిగురు
నాముదంబున వేయించిమైనఁగట్టఁ
బొరలగడ్డలు వేగంబుపోవునణఁగి. 92

తా॥ గాయపాకు, వెల్లుల్లిపాయలు, ఈరెంటిని నూరి కట్టినను, రేలచిగురు ఆముదమున వేచి కట్టినను పొరలగడ్డలు వేగముగా మానును.

గీ॥ బొమ్మజెముడును బిడకల కుమ్ములోనఁ
బెట్టియుడికించి లోనున్న తెట్టుఁదీసి
కట్టినం గలబందనుకాల్చి దాని
లోనిచానగట్టినను గాని మానఁగలదు. 93

తా॥ బొమ్మజెముడుమట్టను కుమ్ములోనుడఁకబెట్టిలోపలిమెత్తనిగుంజును దీసికట్టుకట్టినను, కలబందను కాల్చి దాని లోని చానను గట్టినను పొరలగడ్డమానును.

కొయ్యగండలకు.

గీ॥ జెముడు కాడలపాల నిత్యమునుగుడ్డఁ
దడపికండకునంటింపఁ దప్పకుండ
శస్త్రమును జేసినట్టుల జక్కగాను
బదిదినంబులలోఁ గోసిపారవైచు. 94

తా॥ ప్రతిదినమును జెముడుకాడలపాలతో నొకగుడ్డనుదడపి కొయ్యగండకుఁ బట్టించుచుండినయెడల శస్త్రముచేసినట్లు పదిదినములలోఁ గోసివైచును.

అగ్నిదగ్ధవ్రణములకు,

గీ॥ కరకతాడియుసిరికలు కాల్చిపొడుముఁ
జేసితైలముతోడను జేర్చిరాయ

నగ్నిదగ్ధవ్రణము బాధ యణఁగిమూఁడు
దినములకు మాడిసుఖమిచ్చు మనుజునకును. 95

తా. కరక తాఁడియుసిరికలు కాల్చి పొడుముగొట్టినూ
నెలోఁగలిపి రాచినయెడల, అగ్నివలనఁ గాలిన వ్రణముబాధ
తగ్గిమూడుదినములలోమాఁడిపోవును.

క. యవలను గాల్చినభస్మము
నువునూనెంగల్చికొని యనువుగ రాయన్
జవమునఁ గాలినపుండ్లొక
దివసంబునమాడుపట్టి స్థిమితమొసంగున్. 96

తా. బియ్యమును గాల్చిన భస్మము నువ్వులనూనెలోఁ
గలిపి చక్కఁగాఁ బట్టించినయెడల కాలిన పుండ్లు ఒక దినము
లో మాడుపట్టి స్థిమితపడును.

గీ. కరకకాయబురద జీరకమునుగుగ్గి
లమును మైనము నతిమధురము నునూరి
యావునేతిని లేపనంబమరసేయ
నగ్నిదగ్ధవ్రణపుబాధయడఁగిపోవు. 97

తా. కరకకాయ, మట్టిబురద, జీలకఱ్ఱ, గుగ్గిలము, మై
నము, అతిమధురము ఇవినూరి ఆవునేతితో పూసినయెడల
అగ్నిదగ్ధవ్రణముయొక్క బాధపోవును.

గీ. మఱ్ఱియూడలకొన లతిమధురమును బ్ర
పౌండరీకముమంజిష్ఠ పచ్చియారె

పువ్వుచందనము రసకర్పూరమావు
పాలతోరాయఁగాలిన వ్రణముమాను. 98

తా. మట్టియూడలకొనలు, అతిమధురము, ప్రపౌండరీకము, మంజిష్ట, పచ్చి ఆరెపువ్వు, మంచిగంధము, రసకర్పూరము, ఆవుపాలతోనూరి రాచినయెడల గాలినపుండ్లుమానును

గీ. మైనమునుగుగ్గిలమునతి మధురమువస
చాగమంజిష్టలొద్దుగ చందనంబు
కల్కముగఁజేసి ఘృతమిడి కాచిలేప
నమ్మిడిననగ్ని దగ్ధవ్రణములుమాను. 99

తా. మైనము, గుగ్గిలము, అతిమధురము, వస, చాగ, మంజిష్ట, లొద్దుగ, మంచిగంధము, ఇవి కల్కముగాఁ జేసినేయిగలిపికాచి రాచినయెడల అగ్నిదగ్ధవ్రణములుమానును.

గీ. చేదుపొట్లకషాయముచేసియుంచి
మైనఁ గల్కంబుగాఁదీసిమైననావ
నూనెతోఁగాచి రాచిరయేని యెట్టి
యగ్నిదగ్ధవ్రణములుఁ జయ్యనహరించు. 100

తా. చేదుపొట్ల కషాయముచేసి మైనను, కల్కముగాజేసిమైనను, ఆవనూనెతోఁగాచిమైనను, రాచినయెడల నెట్టియగ్నిదగ్ధవ్రణములైనను వెంటనేమానును.

క. సమముగఁ ద్రిఫలంబులుగా
ల్చినవెంటనె చూర్ణములుగఁజేసి నువులనూ

నెనుఁగల్పి లేపనముఁ జే
సినఁగాలిన వ్రణము లెల్లశీఘ్రముమానుఁ 101

తా. కరక తాడియునిరికలు సమానభాగములుగా కా ల్చిచూర్ణము జేసి నువ్వులనూనెతోఁ గల్పిపూసినయెడల కాలిన వ్రణములు శీఘ్రముగా మానును.

గీ. యష్టిమధుకంబు కరకకాయయును జిగట
మన్నునంజీలకఱ్ఱయు మైనమునుగ
లువమునను నూరి దానికిఁదవినగోఘృ
తంబునిడి రాయమాను దగ్ధవ్రణంబు. 102.

తా. యష్టిమధుకము, కరకకాయ, జిగటమన్ను, జీల కఱ్ఱ, ఇవి మైనముతో కలువమునందువైచి నూరి దానికితగిన ఆవునేయిపోసి రాచినయెడల దగ్ధవ్రణముమానును.

గీ. అశ్మచూర్ణజలంబున నవిసెనూనె
నైన లేక మఱియుఁ జేపనూనెనైనఁ
గసిపిరాచిన నగ్నిదగ్ధవ్రణములు
మానునిస్సంశయముగను మర్కటేంద్ర. 103

తా. మణిశిల పొడిగలిపిన నీటిలో అవిసెనూనెయైనను చేపనూనెయైనను, గలిపిరాచినయెడల నిస్సందేహముగా అ గ్నిదగ్ధవ్రణములు మానును.

తైలదగ్ధవ్రణములకు.

గీ. మాగఁడయుఁ బాఁతసున్నంబు మెదపిరెండుఁ
దైలదగ్ధవ్రణంబు మీఁదనిడి రేని

మంటయును నాటుపోటును మాని వేగ
నంచుగట్టిముదంబు ఘటించుమాడి. 1(4

తా. మీఁగడ, ప్రాఁతసున్నము, రెండును రంగరించి
తైల దగ్ధవ్రణముల మీఁదఁబూసిన యెడల మంట, ఆటు, పోటు, ఇవిమాని శీఘ్రముగా అంచుగట్టిమాడిపోవును,

శస్త్రాస్త్రములవలని గాయములకు.

గీ. అవిసె యడవిసదాపయు నడ్డసరము
సమముగానూరి పట్టింప శస్త్రములయు
నస్త్రములయును గాయంబులంతరించి
సౌఖ్యమొనగూడు శీఘ్రమజనులకెందు. 105

తా. అవిసె అడవిసదాప, అడ్డసరము, ఇవిసమానభాగముగానూరి పట్టించినయెడల శస్త్రాస్త్రములవలన నైనగాయములుమాని జనులకుసౌఖ్యము కలుగును.

గజ్జికి.

క. మణిశిల బూసినగజ్జియు
వ్రణములునుఁ దద్రురోగవర్గంబునుమా
నునుగాన నీచికిత్సను
పనిగొని సేయంగవలయు వైద్యులునతముఁ 106

తా. మణిశిల పూసినచో గజ్జి, వ్రణములు, దద్రురోగములు, మానిపోవును గావున వైద్యులెప్పుడును ఈచికిత్సను తప్పక సేయవలెను.

గీ. మూరుకొండసమూలము నూరియుప్పు
నీటనిడియుంచు మంచినూనెయునుగప్పు
రంబునుంగల్పి యొడలికి రాచిరేని
దీటగజ్జినశించును పూటలోన 107

తా. మూరుకొండచెట్టు వేరుతోగూడనూరి, ఉప్పునీటిలోవైచి అందు మంచినూనె, కర్పూరము, కలిపి శరీరమునకుఁ బూసిన యెడల తీటగజ్జి ఒకపూటలో నశించి పోవును.

క. ఆముదము గుల్లసున్నము
జామొక కల్వంబులోనఁ జమిలియిడంగన్
గోమయముంబట్టింపం
జీము వెడలి గజ్జికురుపు శీఘ్రముమానున్. 108

తా. ఆముదము, గుల్లసున్నము, ఒకజాము మర్దించి పెట్టినను ఆవుపేడంబట్టించినను, గజ్జికురుపు చీముగారిమాని పోవును.

క. మురదారుసింగువెన్నం
గరుగఁగ మర్దించి రాయగజ్జియుమంటల్
దురదలు గరుకును గులచీ
దరయును నిమిషంబులోనఁ దప్పకమానున్. 109

తా. మురదారుసింగు వెన్నతోకరగునట్లుమర్దించిరాచిన యెడల మంటలు, దురదలు, గరుకు, గుల, చీదర ఇవిక్షణకాలములో తప్పక మానును.

గీ. అడవిమాబీరకాయయు నాకురెండు
భస్మముం జేసి నూనెలోపలను గలిపి
పూస చలినీళ్ళస్నానంబుఁ జేసిరేనిఁ
దీటగజ్జినశించును బూటలోన. 110

తా. అడవిమాబీరకాయ, ఆకులు రెండును భస్మముచేసి నూనెలోకలిపి పూసి చలినీళ్ళ స్నానముఁచేసినయెడల తీటగజ్జి ఒకపూటలో నశించును.

గీ. తెల్లగన్నేరువేరును దేవదారు
తైలము సమానముగనార దబ్బపండు
రసముతో మెత్తగానూరి రాచిరేని
నెట్టిగజ్జియు నెన్నఁడు బుట్టకుండు. 111

తా. తెల్లగన్నేరువేరు, దేవదారుతైలము ఇవి సమానభాగములుగా నార దబ్బపండు రసముతో మెత్తగా నూరి రాచిన యెడల, ఎటువంటి గజ్జియైనను మరలఁ బుట్టకుండ మానును.

గీ. ఉత్తరేణి సమూలంబు నుప్పునీట
మూఁడుగడెలూరనిచ్చి జిల్లేడుపాల
నూరిపట్టించిరేనియు బీరువోక
గజ్జి యొకపూటలో మానఁగలదు నిజము. 112

తా. ఉత్తరేణిచెట్టువేరుతోఁగూడ ఉప్పునీటిలో మూఁడుగడియల కాలము ఊరబెట్టి అది జిల్లేడుపాలతో మర్దించి పట్టించినయెడల నిజముగాఒకపూటలో అడ్డులేకుండమానును

మొలగజ్జికి.

ఆ. అరటిపండుతొక్కయైనను బచ్చిపా
గాకుగానివేసి యదిమికట్ట
నాల్గుకట్లలోన నసగలమొలగజ్జి
మానిసుఖముగల్గు మనుజులకును. 113

తా. అరటిపండు తొక్కయైనను, పచ్చిపాగాకైనను వేసి గట్టిగా కట్టినయెడల నాలుగుకట్లతో దురదగానున్న మొలగజ్జి మానిపోవును.

క. అంకుడుచెక్క రసంబును
గుంకుడుకాయరసముప్పుఁగోడి మొలగజ్జిం
గొంకక బట్టించినచో
నంకెకురానిదియుమాని హర్షంబొసఁగున్. 114

తా. అంకుడుచెక్క రసమును, కుంకుడుకాయరసము, ఉప్పు, దీపపుకోడియు, వీనిని మొలగజ్జికిఁ బట్టించినయెడల సాధ్యముగాని మొలగజ్జియు మానిపోవును.

తామరకు.

ఆ. గంగరావికాయ గాడిదగడపాకు
రెండుసరిగనూరి యెండఁబెట్టి
యందులోనఁ బచ్చియంకుడుచెక్కర
సమిడిరాయఁ దామరమ్రుతిఁజెందు. 115

తా. గంగరావికాయ, గాడిదగడపాకు, ఇవి రెండును సమానభాగములుగా మర్దించి ముండఁబెట్టి, అందులో పచ్చి అంకుడుచెక్క రసమును గలిపి రాచినయెడల తామర చచ్చి పోవును.

గీ. పండుమోదుగుమాడలు గుండఁగొట్టి
నీటితో మెత్తగానరారి నిమ్మపండ్ల
రసము తగుమాత్రముగఁగల్పి రాచిరేనిఁ
దామర దినంబులోమాను దప్పకుండ. 116

తా. పండిన మోదుగమాడలు గుండఁగొట్టి నీటితో మెత్తగానరారి నిమ్మపండ్ల రసము కొంచెముగలిపి రాచినయెడల తామర ఒకదినములోమానును.

సీ. పీసెడుకొబ్బరిపెంకులు ముక్కలు
గాఁజేసియొకపెద్ద కడవలోనఁ
బోసియందున్నట్టి ముక్కలమీఁదబె
ట్టెడులోననొకచిన్నపిడతఁగట్టి
కరవీరమూల శకలములునాల్గందు
వైచికడవమీఁద వాటముగను
రాగిగిన్నెనుబెట్టి బాగుగనావిరి
పోకుండ మట్టిని బూతబూసి
గీ. జలముచేనింపి పొయిమీఁద జ్వాలగాచి
రెండుమారులు మరుగంగ గుండదింపఁ

బిడతలోఁ ద్రావకముదిగుఁ బిదప దానిఁ
దామరకుబూయ మానును తత్క్షణంబ. 117

తా. వీసెడు కొబ్బరిపెంకులు ముక్కలుగాఁ జేసి ఒక పెద్ద కడవలోఁ బోసి, అందున్న పెంకులమీఁద బెత్తెడు ఎడముగా నుండునట్లొక పిడకను కడవలో వ్రేలాడఁగట్టి, ఆపిడతలో ఎఱ్ఱగన్నేరు వేళ్ళు నాలుగువైచి ఆకడవపై రాగిగిన్నె నొక దానిని మూతబెట్టి రాగిగిన్నె, కడవమూతిసందునుండి ఆవిరి పోకుండ మన్ను మేగి పైరాగిగిన్నెనిండ నీళ్ళుపోసి కడవను పొయిమీఁద బెట్టి మరుగునట్లు కాచవలెను. ఇట్లు రెండుసారులు పోసిననీరు మరగగానే, కుండనుదింపివేసి చల్లార్చివిప్పిచూచితిమేని కుండలో వ్రేలాడఁగట్టిన పిడతలోనికి ద్రావకము దిగును దానిని తామరకఁ బూసినచో వెంటనే మానును.

దురదలకు.

గీ. అతివసయుఁగలబందయు నాముదమ్ముఁ
బండుతంబెప్పువిత్తులు వావిలియును
మంగచెక్కయు గన్నేరునుం గలియఁగ
నూరిరాచిన దురదలు జేరవెపుడు. 118

తా. అతివస, కలబందయు, ఆముదము, పండుతంబెపుగింజలు, వావిలి మంగచెక్క, గన్నేరు వీనిని కలియనూరి రాచిన దురదలు నశించును.